## బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్‌గా సుధీర్



మాదన్నపేట, జూలై 23: మాదన్నపేట బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్‌గా తంగెళ్ల సుధీర్ నియమితులయ్యారు. పదమూడు సంవత్సరాల నుంచి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ఆయన అమ్మవారికి సేవలందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అమ్మవారికి సేవ చేసే భాగ్యం కల్పించిన ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు, ఎంఆర్ డబ్లు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వైస్ చైర్మన్‌లుగా నింబోలి బాబు రావు, ప్రేమ్‌కుమార్,జనపాల మధు, కోశాధికారిగా గుంటి ధరమ్‌కుమార్ నియమితులయ్యారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి



వ్యవసాయ అధికారి లావణ్య

కందుకూరు, జూలై 23 : రైతు బీమా పథకానికి రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి లావణ్య కోరారు. తన కార్యాలయంలో ఆమె మాట్లాడు తూ పట్టా పాసు పుస్తకాలు పొంది ధరణి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ అయిన రైతులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. రైతు బీమా పథకానికి 18 నుంచి 59ఏండ్ల సంవత్సరాలలోపు గల రైతులు అర్హులని తెలిపారు. రైతులు పట్టాదారు పాస్ బుక్కు, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, జిరాక్స్ తీసుకొని సమీపంలో గల రైతు వేదికల్లో గల విస్తరణ అధికారులకు ఆగస్టు 5వ తేదీ లోపు సమర్పించాలని సూచించారు. రైతులు ఈ అవకావాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్





విద్యార్థులకు మైక్‌సెట్, స్కూల్ బ్యాగ్‌లు అందజేస్తున్న బ్యాంక్ ఆఫ్ బరోడా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శైలేందర్, చీఫ్ మేనేజర్ రవికుమార్

ఎల్బీనగర్, జూలై 23: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ఉత్తమంగా రాణించాలని బ్యాంక్ ఆఫ్ బరోడా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శైలేందర్, చీఫ్ మేనేజర్ రవికుమార్ అన్నారు. మంగళవారం బ్యాంక్ ఆఫ్ బరోడా 117వ ఫార్మేషన్ డే సందర్భంగా బ్యాంక్ ఆఫ్ బరోడా సర్వీస్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మోహన్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మైక్‌సెట్, బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శైలేందర్, రవికుమార్ మాట్లాడుతూ చిన్నారులు ఏకాగ్రతతో విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. మోహన్‌నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తమ విద్యార్థులుగా భావించి మౌలిక వసతులను కల్పిస్తున్నామని, భవిష్యత్తులోనూ చేయూత అందిస్తామన్నారు. మోహన్‌నగర్ సంక్షేమ సంఘం, నోసా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సేవా సంస్థలు ముందుకు రావాలన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా యాజమాన్యం పాఠశాల కోసం బ్యాగులు, మైక్‌సెట్ అందించినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మోహన్‌నగర్ ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ కట్టా ఆంజనేయులు, బ్యాంక్ ఆఫ్ బరోడా సీనియర్ మేనేజర్ ఆనంద్‌కుమార్, మేనేజర్లు రామారావు, అమూల్య, యోగా టీచర్ శ్రీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు శోభారాణి, సునీత, అరుణ జ్యోతి పాల్గొన్నారు.

**యోగా శిక్షణ ...**

మోహన్‌నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యోగా టీచర్ శ్రీదేవి యోగా పాఠాలు నేర్పించారు. విద్యార్థులతో కలిసి యోగాసనాలు చేసి శిక్షణ ఇచ్చారు. విద్యార్థులంతా ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకం రైతులను ఆదుకోవాలి



మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డికి ఆవకోడ మొక్కను అందజేస్తున్న జైపాల్ నాయక్

కందుకూరు, జూలై 23 : పండ్ల తోటల పెంపకం చేస్తున్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కోరారు. కందుకూరు రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని దెబ్బడగూడ గ్రామంలో రైతు రమావత్ జైపాల్ నాయక్ పండిస్తున్న ఆవకోడ తోటను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతును వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంట దిగుబడికి వస్తే ఎకరాకు ఎంత ఆదాయం వస్తుంది, వంటి వివరాలను అడిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పండ్ల తోటలపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. పండ్ల తోటలకు ఎక్కువ శాతం సబ్సిడీలను కల్పించి, బ్యాంకుల్లో రుణాలను అందించడానికి కృషి చేయాలని కోరారు. పండ్ల తోటలపై రైతులు ఎక్కువ శ్రద్ధను చూపాలని అన్నారు. దీంతో రైతులకు ఆదాయం వస్తుందన్నారు. ఆదాయ వనరులపై దృష్టి పెట్టాలని రైతులను కోరారు. మూస పద్ధతిలో వ్యవసాయం చేసి నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఆర్థికంగా ఎదగడానికి మంచి పంటలను ఎంచుకోవాలని కోరారు.

## బోనాల ఉత్సవాలకు నిధులు మంజూరు చేయాలి




జోనల్ కమిషనర్ హేమంత కేశవ్‌పాటిల్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ అరుణ

మన్సూరాబాద్, జూలై 23: నాగోల్ డివిజన్ పరిధిలో వచ్చే నెలలో నిర్వహించే బోనాల ఉత్సవాల కోసం ఆలయాలకు నిధులను విడుదల చేయాలని కోరుతూ మంగళవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్‌పాటిల్‌కు కార్పొరేటర్ చింతల అరుణ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ నాగోల్‌లోని పలు కాలనీల్లో ఆగస్టులో బోనాల ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అమ్మవార్ల ఆలయాల ముస్తాబుతో పాటు బోనాలు సమర్పించేందుకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని త్వరలో నిధులను మంజూరు చేయిస్తానని హామీనిచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల సురేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వీడియోగ్రాఫర్ల ఎగ్జిబిషన్ జయప్రదం చేయాలి



వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఆర్డీవో సూరజ్ కుమార్

కందుకూరు. జూలై 3 : ఫొటో, వీడియో గ్రాఫర్ల ఎగ్జిబిషన్‌ను జయప్రదం చేయాలని సంఘం నాయకులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆర్‌డీవో కార్యాలయంలో ఆర్‌డీవో సూరజ్ కుమార్ వాల్ పోస్టర్ విడుదల చేవారు. ఫొటో, వీడియో గ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆర్డీవోను కోరారు. అనంతరం ఆర్డీవో సూరజ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసువెళ్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం మండల అధ్యక్షుడు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 26,27,28వ తేదీల్లో హైదరాబాద్‌లో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చందు గౌడ్,మాధవరెడ్డి,రాకేశ్‌రెడ్డి, జంగయ్య, బాలక్రిష్ణ, మహేందర్, మల్లేశ్, లింగం, బాలు ,శ్రీకాంత్ పాల్గొన్నారు.




## ట్రాఫిక్ ఫ్రీ చౌరస్తా

ఎల్బీనగర్, జూలై 23: ఎల్బీనగర్ జంక్షన్ ఒకప్పుడు ట్రాఫిక్ చిక్కులకు నిలయం. నేడు ఎల్బీనగర్ జంక్షన్‌లో రెండు ఫ్లై ఓవర్లు, రెండు అండర్‌పాస్‌ల నిర్మాణం చేయడంతో ట్రాఫిక్ ఫ్రీ, సిగ్నల్ ఫ్రీ జంక్షన్‌గా మారింది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తయారైంది. ఎల్బీనగర్ చౌరస్తాలో జాతీయ రహదారిపై ఇరువైపులా వెళ్లేందుకు రెండు ఫ్లై ఓవర్లు ఉండగా , ఇన్నర్ రింగ్‌రోడ్డులో ఇరువైపులా వెళ్లేందుకు రెండు అండర్‌పాస్‌ల నిర్మించడంతో జాతీయ రహదారిపై, ఇన్నర్ రింగ్‌రోడ్డులో ఇరువైపులా సాఫీగా ప్రయాణం సాగుతుంది.

## డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి




జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం, జూలై 23 : శివారు కాలనీల అభివృద్ధికి కృషి చేయాలని బి.యన్. రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని తెలిపారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత




విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, జూలై 23: విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే భవిష్యత్‌ను అధిరోహించవచ్చునని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి మన్సూరాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ హయత్‌నగర్ సెంటీనియల్ కమిటీ ఆధ్వర్యంలో ఉచితంగా నోటు పుస్తకాలు, పలకలను కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనిచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలు, నాయకులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రిలోక్‌నాథ్ రెడ్డి, చంద్రశేఖర్, భగవాన్‌రెడ్డి, మల్లారెడ్డి, బాలస్వామి, మాణిక్‌రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ పీసీసీ ప్రచార కమిటీ మెంబర్ ఏనుగు జంగారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్రానికి అన్యాయం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న ప్రయోజనం లేదని అన్నారు. ఏపీకి ఇచ్చిన ప్రాధాన్యత రాష్ట్రానికి ఇవ్వక పోవడం దురదృష్టకరమన్నారు. ఎంపీలతో పాటు కేం ద్ర మంత్రులు కూడా రాష్ట్రా ని కి రా వాల్సిన వాటాను తీసుకురాక రా వ డంలో విఫలమయ్యారని తెలిపారు.

## ఆశాజనకంగా బడ్జెట్



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశాజనకంగా ఉందని బీజేపీ రంగారెడ్డి జిల్లా పంచాయతీ రాజ్ కన్వీనర్ సాధ మల్లారెడ్డి తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని న్యాయం జరిగే విధంగా ఉందన్నారు. వ్యవసాయం. గృహ నిర్మాణ రంగాలకు అత్యధికంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఉద్యోగులకు భారీ ప్రోత్సాహం ఉందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు బడ్జెట్‌లో పెద్ద పీట వేస్తే కావాలని కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తుందన్నారు. కల్పన, యువత నైపుణ్యం కోసం కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టినట్టు తెలిపారు. నరేంద్రమోదీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు పోతుందన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

చంపాపేట, జూలై 23: చంపాపేట డివిజన్ పరిధిలోని త్రివేణి పాఠశాలలో 1999–2000 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం స్కూల్ ఆవరణలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ జిట్ట సురేందర్‌రెడ్డి, కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి, పూర్వ అధ్యాపకులు కౌసల్య, విశ్వరూపం, సుధాకర్, వచేశ్వతి, ఈశ్వర్, భిక్షపతి, రవీందర్‌లను ఆహ్వానించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారంతా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు జగదీశ్, ప్రవీణ్, శరత్, జ్యోతి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## 93 లక్షలతో మాధవనగర్ కాలనీ రోడ్డు పనులు



మాధవనగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు

చంపాపేట, జూలై 23: చంపాపేట డివిజన్ పరిధి కర్మన్‌ఘాట్‌లోని మాధవనగర్ కాలనీ రోడ్డుకు మహర్దశ వచ్చింది. ఈ కాలనీ ప్రధాన రోడ్డు మార్గాన్ని గతంలో ఎప్పుడో నిర్మించడం మూలంగా అది పూర్తిగా ధ్వంసమై గుంతల మయంగా మారింది. దీంతో ఆ రోడ్డు మార్గం నుంచి వెళ్లే వాహనదారులు, పాదచారులు ఇన్నాళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు ప్రయాణం సాగించాల్సి ఉండేది. ఈ రోడ్డు సమస్యను పరిష్కరించాలని స్థానిక కాలనీ వాసులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి డివిజన్ పరిధిలోని మాధవనగర్ కాలనీ, శ్రీ నిధి కాలనీ, కర్మన్‌ఘాట్ ఓల్డ్ విలేజీలో నూతనంగా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు, రూ.93లక్షల నిధులు మంజూరు చేయించారు.

## దివ్యాంగుల సహకార సంస్థ బలోపేతానికి కృషి చేయాలి



సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్యకు, మేనేజింగ్ డైరెక్టర్ శైలజకు వినతి పత్రం అందజేస్తున్న ఉద్యోగులు

మలక్‌పేట, జూలై 23: దివ్యాంగుల సహకార సంస్థ ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేసి సంస్థ బలోపేతానికి కృషిచేయాలని రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య ఉద్యోగులకు సూచించారు. మంగళవారం ఆయన నల్గొండ చౌరస్తాలోని దివ్యాంగుల సహకార సంస్థ కార్యాలయంలో వికలాంగుల సంక్షేమశాఖ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ శైలజ, జనరల్ మేనేజర్ ప్రభంజన్‌రావు, తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ వివిధ యూనిట్లలో, వివిధ జిల్లాల్లో పనిచేసే ఉద్యోగులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన ఆయన మాట్లాడుతూ వికలాంగుల సమస్యల పై ప్రభుత్వం సానుకూలంగా ఉందని, ఉద్యోగుల సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఐకమత్యంతో పనిచేస్తే సమస్యలు సులువుగా పరిష్కారమవుతాయని, సంస్థ బలోపేతమే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. దివ్యాంగుల సమస్యలన్నింటిని పరిష్కరించి, వారు ఆత్మగౌరవంతో బతికేలా చేయటమే తమ ముందున్న లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమశాఖ మేనేజింగ్ డైరెక్టర్ శైలజ, జనరల్ మేనేజర్ ప్రభంజన్‌రావు, టీసీపీసీలు, బ్రెయిలీ ప్రెస్ ఏఎల్ఎంయులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**కాప్రా, జూలై 23:** కాప్రాడివిజన్ గాంధీనగర్‌లో మంగళవారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజు ప్రారంభించారు. వైరల్ జ్వరాలు ప్రబలకుండా ప్రభుత్వం ప్రజల వద్దకే ఆరోగ్యకేంద్రాల ద్వారా ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని కార్పొరేటర్ అన్నారు. ఈ వైద్యశిబిరంలో బీపీ, షుగర్, జనరల్ చెకప్ నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

## పరిసరాల శుభ్రత అందరి బాధ్యత



నీరు నిల్వ ఉండటంతో లార్వాను చూపిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

ఆర్కేపురం, జూలై 23 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ పేర్కొన్నారు. మంగళవారం ఆమె డివిజన్‌లో పర్యటించి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు విస్తారంగా కురుస్తుడటం ఇంటి పరిసరాలలో ప్రజలు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతాయని వాటి ద్వారా డెంగ్యూ, మలేరియా వచ్చే అవకాశం ఉందన్నారు. జీహెచ్‌ఎంసీ సిబ్బంది ప్రతి రోజు చెత్తను తరలించాలని కోరారు. శానిటైజేషన్, ఎంటమాలజీ డిపార్ట్‌మెంట్ ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేయాలన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి

ఉప్పల్, జూలై 23: నాచారంలోని ఓల్డ్ విలేజ్‌లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ మంగళవారం పరిశీలించారు. అధికారులతో కలిసి పర్యటించి, పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారంలోగా పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వేణుగోపాల్, గ్రేటర్ బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు సాయిజెన్ శేఖర్, ముత్యంరెడ్డి, విఠల్‌యాదవ్, బుచ్చన్నగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో 600 దరఖాస్తులు

### ఎట్టకేలకు పుష్ప 200 యూనిట్ల దరఖాస్తుకు మోక్షం

బడంగ్‌పేట,జూలై23: గాంధీనగర్‌కు చెందిన పుష్ప 200 యూనిట్ల కరెంటు బిల్లు మాఫీ కోసం పెట్టుకున్న దరఖాస్తుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయానికి పుష్పను పిలిపించారు. ఆమె 200 యూనిట్ల కోసం పెట్టుకున్న దరఖాస్తును పరిశీలించారు. ప్రస్తుతం మీ దరఖాస్తు సరిచేయడం జరిగిందని ఆమెకు వివరించారు. వచ్చే నెల నుంచి 200 యూనిట్ల వరకు కరెంటు బిల్లు జీరో బిల్లు వస్తుందని ఆమెకు వివరించారు. ఏదైనా సమస్య ఉంటే మరోసారి రమ్మన్నారు. అవసరం అయితే విద్యుత్ అధికారులతో మాట్లాడి సరిచేయిస్తామన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ లో ఆదివారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన సమయంలో మంత్రి శ్రీధర్ బాబు 200 యూనిట్ల కరెంటు బిల్లు మాఫీ ప్రస్తావన తీసుకువచ్చినప్పుడు తనకు రాలేదని పుష్ప చెప్పడంతో అధికారులను పిలిపించి ఆమె దరఖాస్తును పరిశీలించి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించాలని మంత్రి ఆదేశాలు జారీచేశారు. మంత్రి ఆదేశాల మేరకు అధికారులు పుష్ప కు 200 యూనిట్ల కరెంటు బిల్లు కథ సుఖాంతం అయింది. పుష్పతో పాటు ఇంకా చాలా మంది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఎంత మందికి మంత్రిని కలిసే అవకాశం వస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు. 2600 దరఖాస్తులలో 600 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. అర్హులైన వారందరికీ ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తుంటే కింది క్షేత్ర స్థాయిలో అది జరగడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి.

## బోనాల పండుగ చెక్కులు అందజేత

మాదన్నపేట, జూలై 23: ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణి కాలనీలో గండి మైసమ్మ ఆలయం,వీర హనుమాన్ ఆలయాల వద్ద నిర్వహించే బోనాల పండుగ చెక్కులను బీఆర్‌ఎస్ పార్టీ యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి సామ సుందర్‌రెడ్డి ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాలు తెలంగాణ ప్రాంత ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పెద్ద పండుగని అన్నారు. ఆదివారం బోనా ల ఉత్సవాలు, సోమవారం ఘటాల ఊరేగింపు ఘనంగా నిర్వహించాలని ఆయన ఆలయ నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు భాస్కర్, కార్తీక్, శివ తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న బీఆర్‌ఎస్ యాకుత్‌పురా నియోజకవర్గ ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి

## సమస్యల పరిష్కారానికి కృషి

**చర్లపల్లి,జూలై 23:** చర్లపల్లి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని నాగర్జుననగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యతో పాటు చెత్త తొలగింపు పనులను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు బాల్‌రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

